నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

ఉత్సాహంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఆదివారం జీకే షోటోకాన్ కరాటేడూ ఇండియా సీనియర్ మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. జీకే మాస్టర్ షోటోకాన్ ఫౌండర్ జి.కృష్ణయ్య బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్ గా వ్యవహరించారు. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో నాగ సుష్మిత, డి. సంజయ్ కుమార్ యాదవ్, ఎన్. సంజయ్ మెరుగైన ప్రతిభ కనబడిచి బ్లాక్ బెల్ట్ లు సాధించినట్లు మాస్టర్ శివ కుమార్ తెలిపారు. అదేవిధంగా యెల్లో 8, బ్లూ 10, ఆరెంజ్ 7, మెరూన్ 7 విద్యార్థులు బెల్టులు పొందినట్లు తెలిపారు ఫౌండర్ జి.కృష్ణయ్య మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపొందుతుందన్నారు. జీకే షోటోకాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే మార్షల్ ఆర్ట్ లో శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. సీనియర్ కరాటే మాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ జీకే షోటోకాన్ విద్యార్థులు జాతీయస్థాయిల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు మంచి ఫిట్నెస్ కోసం, ఆరోగ్యం కోసం కరాటే మార్షల్ ప్రాక్టీస్ చేయాలని కోరారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించే విద్యార్థులు చదువులో కూడా ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో డైట్ కళాశాల బ్రాంచ్ బ్లాక్ బెల్ట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజల దాహార్తిని తీర్చే చిరు ప్రయత్నం చేస్తున్నాం అని పాత పాలమూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎల్లంగారి భరత్ కుమార్ తెలిపారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని వెంకటేశ్వర కాలనీ లోని విద్యుత్ కార్యాల యం ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదలకు,ఆర్తులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. అందులో భాగంగానే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎండ వేడిమికి సతమతం అవుతున్న ప్రజల దాహార్తిని తీర్చే చిరు యత్నం ఈ చలివేంద్రం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిలానీల నాగన్న, సతీష్, నాగరాజు, లక్ష్మణ్, నర్సింహా, ఆంజనేయులు,యాదయ్య చంద్రయ్య ఎల్లంగారి రవి, షకీల్, ఎత్తం రాము తదితరులు పాల్గొన్నారు.

అందరి కష్టసుఖాలను పంచుకుంటా

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ...మహబూబ్ నగర్

అందరి కష్టసుఖాలను పంచుకుంటా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివార కౌన్సిలర్ తిరుమల వెంకటేశ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బీఆర్ఎస్ కు చెందిన రజక సంఘం నాయకులు కార్యకర్తలు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన రజక సోదరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ లలో భాగంగా మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం, 500 లకే సిలిండర్, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షలకు పెంచడం, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలతో పాటు గా అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు పార్టీలో చేరుతున్న రజక సోదరులను సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాను అని, సాధ్యమైనంత వరకు నా పరిధి మేరకు, మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ప్రజల ఆశీస్సులతో ప్రజలకు సేవ చేయడానికే వచ్చిందని, రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి గడపను చేరాలనే ఆశయం తో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎన్ పి వెంకటేష్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, ఐఎన్ టియుసి రాములు, కౌన్సిలర్ తిరుమల వెంకటేశ్, కౌన్సిలర్ ఖాజా పాషా, బుద్దారం సుధాకర్ రెడ్డి, మల్లు నర్సింహా రెడ్డి, జెసిఆర్, ఏర్పుల నాగరాజు, జగదీష్, రజక సంఘం నాయకులు దుర్గేష్, మల్లేష్, చెన్నయ్య, రవి, నర్సింహా, చంద్ర మౌళి, కృష్ణయ్య నిరంజన్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి అండగా ఉంటా

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కి అండగా ఉండి , కాంగ్రెస్ పార్టీ కి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని టౌన్ లోడింగ్ అన్ లోడింగ్ హమాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తు బాగుండాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అందుకు మీ అందరి సహకారం ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ కావాలని ఆయన చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు హమాలి సంఘం కోసం గడియారం చౌరస్తా వద్ద షెడ్ నిర్మాణం చేశామన్నారు.భవిష్యత్తులో మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని ప్రతి ఒక్కరూ ఓ సైనికుడిలా కాంగ్రెస్ పార్టీ విజయం లో భాగం కావాలి అని ఆయన పిలుపునిచ్చారు. మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ మట్టి బిడ్డ, మన కన్నీళ్లు తుడిచేందుకు మన తోడై, , మన కష్టాలను తెలిసిన తోబుట్టువుగా మన అభివృద్ధి కి బాటలు వేస్తాడు అని ఆయన చెప్పారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం, మన తలరాతలను మనం రాసుకునే అద్భుతమైన అవకాశం ఇంతకుముందు రాలేదు ఇప్పుడు వచ్చిన అవకాశం భవిష్యత్తు లో పరిస్థితి తెలియదు అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు ఎన్ పి వెంకటేష్, కిల్లెల గోపాల్, మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు, హమాలి సంఘం సభ్యులు శ్రీనివాస్, వెంకటేష్, రామచంద్రయ్య, గోపాల్, శ్రీను పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తా

- జడ్చర్ల అసెంబ్లీ మెంబర్ భాస్కర్

నవ తెలంగాణ- మిడ్జిల్

బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని యువకులకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అండగా నిలవాలని లక్ష్యంతో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చేరికల కమిటీ జడ్చర్ల నియోజకవర్గం అసెంబ్లీ నెంబర్ మామిడి మాడ భాస్కర్ అన్నారు.ఆదివారం డీకే అరుణ పాలమూరులో మిడ్జిల్ మండల కేంద్రం చెందిన మామిడి భాస్కర్ కు జడ్చర్ల అసెంబ్లీ నెంబర్‌గా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాపై నమ్మకంతో బాధితులు అప్పజెప్పినందుకు నాకు పదవి రావడానికి సహకరించిన మిడ్జిల్ మండల బిజెపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పర్యటిస్తూ నరేంద్ర మోడీ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పైన అవగాహన కల్పిస్తానని తెలిపారు. కేంద్రంలో మూడోసారి ప్రధానమంత్రి అయ్యేది నరేంద్ర మోడీ నని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఈదుల బాయి తండా, వేముల గ్రామానికి చెందిన కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల చెందిన 30 మందిని డీకే అరుణ సమక్షంలో పార్టీలో చేరారు.పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని యువ కులకు ఆమె సూచించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మండల నాయకులు రవీందర్ గౌడు, భాస్కర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ వైపు.. యువత చూపు

- జిల్లాలో యువ సమ్మేళనాలు ప్రచార యాత్రలు
- నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట రాక
- మూడు నెలల్లో మూడుసార్లు జిల్లాకు సీఎం
- ఐదు గ్యారంటీ లపై ఆశలు
- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే యువతకు భరోసా : యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ జోష్ మీద ఉంది. యువ సమ్మేళనాలు రోడ్డు షోలు ప్రచార యాత్రలతో ప్రజలను కలిసే ప్రయత్నం చేస్తున్నారు. మూడు నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాకు మూడవసారి వస్తున్నారు. కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ప్రకటించిన ఐదు హామీలతో పాటు యువతకు ఉద్యోగాలు ఉపాధి విషయంలో భరోసా ఉంటుందనే స్థిరమైన ఆలోచనలతో కాంగ్రెస్ వైపు యువత చూస్తున్నారు. టిఆర్ఎస్, బీజెపి పాలకులు కేంద్ర రాష్ట్రాలలో పూర్తిగా విఫలం కావడంతో కాంగ్రెస్ నే ప్రత్యామ్నాయంగా ఎంచుకునే అవకాశాలు ఉన్నాయని చర్చ జరుగుతోంది. అభివృద్ధి నినాదంతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాకు మూడు నెలల్లో మూడుసార్లు రావడం ప్రత్యేకత సంతరించుకుంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత యువత లో భరోసా వచ్చిందని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోడి దల రాము అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నవ తెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. నాగర్ కర్నూల్ ఎస్సీలకు కేటాయించగా మహబూబ్నగర్ జనరల్ స్థానంలో ఉంది. ఇప్పటికే ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. మహబూబ్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా వంశీచందర్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డి బిజెపి అభ్యర్థిగా డీకే అరుణల ను ప్రకటించారు. నాగర్కర్నూల్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లురవి బిఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీజేపీ అభ్యర్థిగా భరత్ ప్రసాదులకు అవకాశం ఇచ్చారు. ఈనెల 18 లేక 19 తేదీలలో నామినేషన్లు వేయ నున్నారు. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జోష్ మీద ఉంది. యువ సమ్మేళ నాలు ప్రచార యాత్రలు రోడ్ షోలతో ప్రజల ముందుకు వెళ్తున్నారు. పది సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలను పరిష్కరాలు చేయడంలో పూర్తిగా విఫలమైనారు. ముఖ్యంగా ఖాళీలను భర్తీ చేయలేక పోవడంతో ఉపాధి కొరవడిన యువత నిర్వీర్యం అయింది.డీఎస్సీ నోటిఫికేషన్ టేట్ నిర్వహణ నర్సింగ్ పోస్టుల భర్తీ తదితర వాటిపై ఇప్పటికే కదలిక ప్రారంభమైంది. ఇంకా ప్రభుత్వ రంగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని కాంగ్రెస్ హామీ ఇస్తోంది. శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారం టీలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు.ఇంకా రుణమాఫీ నిరుద్యోగ భృతి మహిళలకు 2500 ఆర్థిక సహాయం వంటివి అమలు చేయాల్సి ఉంది. కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం సైతం అయిదు గ్యారెంటీలను ఇస్తూ తమ మేనిఫెస్టోను సిద్ధం చేసింది. రామ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని భరోసా ఇస్తున్నారు.పదేళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి పట్ల ఆ సహనంగా ఉన్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. ముఖ్యంగా నిరుద్యోగులు యువత మహిళలు ఉపాధి ఉద్యోగాల విషయంలో పారదర్శకంగా కదులుతున్న కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.



నేడు నారాయణపేటకు సీఎం రేవంత్ రెడ్డి

అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత జిల్లాకు మూడుసార్లు వచ్చారు. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూమి పూజ చేశారు.మెడికల్ కళాశాలలు జాతీయ రహదారులు పక్కా భవనాల నిర్మాణం తో పాటు 5000 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నారా యణపేట లో జరిగే బహిరంగ సభ సందర్భంగా రేవంత్ రెడ్డి మరిన్ని అభివృద్ధి పనులకు హామీ ఇచ్చే అవకాశాలు ఉ న్నాయి. సభ ను విజయవంతం చేయడానికి నాయకులు పార్టీ శ్రేణులు విశేష కృషి చేస్తున్నారు

కాంగ్రెస్ వల్లే యువతకు భరోసా

తెలంగాణ కాదు యావత్ భారతదేశంలో యువతకు కాంగ్రెస్ వల్లే భరోసా ఉంటుంది. గత 70 ఏళ్ల కాలంలో కాంగ్రెస్ పరిపాలన ఇప్పుడు కేంద్రంలో 15 సంవత్సరాల నుండి పరిపాలిస్తున్న బిజెపి పాలన ఒకసారి పరిశీలించండి. యువతకు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు విషయంలో కాంగ్రెస్ పూర్తిగా భరోసానిస్తుంది. అందుకే రాష్ట్రము మాదిరిగానే కేంద్రంలోనూ కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడానికి యువత క్రియాశీలకంగా కృషి చేయాలని కోరుతున్నాను.

కోడిదల రాము జిల్లా కాంగ్రెస్ యువజన అధ్యక్షులు

అంబేద్కర్ అందరివాడు


బాలానగర్‌లో..


గండీడ్‌లో..


మహబూబ్‌నగర్‌లో..

నవతెలంగాణ-గండీడ్

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్దవార్వాల్ గ్రామంలో వైస్ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,కసిరెడ్డి చెన్నారెడ్డి,కాశీనాథ్ రెడ్డి, నరసింహారావు, బాలస్వామి, వెంకట్ యాదవ్, వెంకటేష్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,కయ్య నారాయణ, శ్రీను,యువకులు పాల్గొన్నారు.

బాలానగర్ : భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్దేత,ప్రజాస్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆరాధ్య దైవం భారతరత్న అంబేద్కర్ అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్, మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు ఆదివారం జాతీయ రహదారి బస్టాండ్ కూడలి వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. అంతకుముందు రాజాపూర్ ముఖ్య కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, బీజేపీ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ, బీఎస్పీ మండల అధ్యక్షులు యాదగిరి, ఆయా పార్టీల నాయ కులు, యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజా పూర్ ముఖ్య కూడలిలో అంబేద్కర్ కళా భవనాన్ని నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని నాయకులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

హన్వాడ : మండలంలో అన్ని గ్రామాలల్లో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు,ఇబ్రహీంబాద్ గ్రామంలో దళిత నాయకులు నేరటి శ్రీనివాసులు వేపూరి రామయ్య కాలే బాలయ్య వాసు మల్లేష్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ ,అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : బిజెపి ప్రభుత్వంలో వివక్షకు గురవుతున్న భారత రాజ్యాంగాన్ని రక్షించడమే అంబేద్కర్ కు అర్పించే ఘనమైన నివాళులు జిల్లా కార్యదర్శి ఎం కుర్మయ్య అన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని కేవీపీఎస్‌టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు ఆఫీసులో నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య , రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాణిక్యం రాజ్, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ సత్యం ఆదివిష్ణు టౌన్ నాయకులు వేణు, సాయిబాబా,మంగమ్మ, లక్ష్మీ, పాల్గొన్నారు.

మిడ్జిల్ :మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీలలో అంబేద్కర్ 133 జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో జడ్పీటీసీ శశిరేఖ బాలు, ఎంపీపీ సుదర్శన్, తహసీల్దార్ రాజు నాయక్, ఎస్సై ఆనంద్, మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు, బాలయ్య, టీఎస్ యూటిఎఫ్ మండల నాయకురాలు జానకమ్మ దేవయ్య, బుచ్చయ్య, వెంకటయ్య, దేవయ్య, నరసింహ ,శ్రీనివాసులు, రవీందర్, మహేష్ ,నామిని శంకర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సిఐటియు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లో సీఐటీయూ కార్యాలయంలో అంబేద్కర్ 133 వ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,నాయకులు.బొల్లె చంద్రకాంత్.ప్రశాంత్, కురుమూర్తి. రాజ్ కుమార్, విష్ణు, జహంగీర్, నర్సింహులు. కావాలి కేశవులు, సురేష్.సతీష్.మాణిక్యం రాజ్.బుర్రి భాస్కర్ , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామంలో లో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్ల గిరి ప్రసాద్, చాకలి గిరి, మాన్యా శ్రీశైలం, మచ్చేందర్, సిద్దు,రాఘవేందర్, జంగయ్య, శివ, మంచాల శ్రీనివాసులు, సూర్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండలంలోని ఆదివారం మండల కేంద్రంతో పాటు నంచర్ల,జూలపల్లి,మంగంపేట్, చౌదర్పల్లి, గాదిర్యాల్ ఆయా గ్రామాలలో నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో అంబేద్కర్133వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి రంగ్య,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు,గాదిర్యాల్ మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే.నారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పవన్ కుమార్,రామ్ లాల్,గండిటి చంద్రయ్య యువకులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల:జడ్చర్ల సిగ్నల్ గడ్డ, పాతబజార్, బూరెడ్డి పల్లి లో బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జనంపల్లిఅనిరుద్ రెడ్డి.,ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజలకు రక్షణ కవచంగా ఇచ్చిన ఆర్టికల్ 14, 19 21 ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, గత పది సంవత్సరాలుగా సామాన్యుడి స్వేచ్ఛ ను హరించే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియంత ధోరణి అవలంభించిదని ఆయన ఆరోపించారు. .కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, చేరికలు కమిటీ చైర్మన్ సత్తూర్ చంద్రకుమార్ గౌడ్,సిజె బెనహర్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, ఐఎన్టియుసి రాములు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఏర్పుల నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, జేసిఆర్, జగదీష్, నవనీత , వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్రంలో మన చుట్టూ ఉన్న దోపిడీ హత్యలు అత్యాచారల సంస్కృతి మారి అంబేద్కర్ కోరుకున్న సమాజం రావాలని టిపిఎస్‌కె జిల్లా కార్యదర్శి వి కురుమూర్తి కోరారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రజా సంస్కృతి కేంద్రం 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ కె జిల్లా కార్యదర్శి వి. కురుమూర్తి ,సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, టిపిఎస్కె జిల్లా నాయకులు కురుమయ్య, చంద్రకాంత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : బహుజన మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ . అందరికీ ఆదర్శప్రాయుడని తెలంగాణ వర్షా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి . నల్లవెల్లి కురుమూర్తి అన్నారు . డబుల్ బెడ్ రూం అభివృద్ధి ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలోడబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక అధ్యక్షులు సురేందర్ రెడ్డి , కోశాధికారి రవిశంకర్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ ,అశోక చారి, బసవరాజ్ సహాయ కార్యదర్శిలు గిరియాదవ్, వంటల వెంకటేష్ సాంస్కృతిక విభాగం కన్వీనర్ బాలచందర్,పీఎస్ఎం జిల్లా కన్వీనర్ రాములు, నాయకులు భరత్, ప్రవీణ్ ,భానుచందర్ ,యాదయ్య వెంకట్ లక్ష్మి శశికుమార్ సంజయ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


జడ్చర్లలో..


మహబూబ్‌నగర్‌లో..




జడ్చర్లలో..


మిడ్జిల్‌లో..


మహమ్మదాబాద్‌లో..


మహబూబ్‌నగర్‌లో..

బాధిత కుటుంబాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శ

నవతెలంగాణ- వీపనగండ్ల



మండల పరిధిలోని కల్వరాల్ల గ్రామానికి చెందిన హమాలి కార్మికుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గొల్ల పెద్దయ్య గత పది రోజుల క్రిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకొని రాష్ట్ర, ఎక్సైజ్, పర్యాటక శాఖ, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కూతురు ఝాన్సీ పై చదువుల కోసం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన మృతుడి భార్య రత్నమ్మ మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందాలని సూచించారు. వీరి వెంట మాజీ సర్పంచ్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట రాజయ్య, కల్వరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వృద్ధురాలు మృతి

- ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామ కాంగ్రెస్ నాయకులు బికె చెన్నయ్య తల్లి మొగులమ్మ ఆదివారం అనారోగ్యంతో బాద పడుతూ మృతి చెందింది. దేవరకద్ర నియో జకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య కుటుం బాన్ని పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించి ఓదార్పునిచ్చారు. పరామర్శించిన వారిలో నాయకులు రాజిరెడ్డి, సాయిబాబ,తిరుపతి రెడ్డి,రాములు గౌడ్,భూమా కృష్ణవర్ధన్ రెడ్డి,తోకలి రవి,మహేందర్ నాయుడు,బడికిని దేవేందర్,బ్రహ్మయ్య, బాలకృష్ణ,సత్యనారాయణ గౌడ్,రామస్వామి ఉన్నారు.

తాగునీరు అందించేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవర్



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ శివారులోని రామన్‌పాడు రిజర్వాయర్ ను నీటి సరఫరాను ఆదివారం మధ్యాహ్నం వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సందర్శించారు .ఈ సందర్భంగా రిజర్వాయర్లోని నీటిని పంప్ హౌస్ ద్వారా చేరవేసే ప్రక్రియను పరిశీలించారు ఆత్మకూరు మండల పరిధిలోని దాదాపు 12 గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా ఈ ప్రాంతం నుండి నీటి సరఫరాను అందిస్తున్నారు. అ ఇట్టి నీటిని రిజర్వాయర్ నుండి దాదాపు 50 మీటర్ల వరకు సమంతర కాలువ తీసి అట్టి కాల్వకు రిజర్వాయర్ నుండి మూడు మోటర్ల ద్వారా నీరు చేరవేస్తున్నారు, పంపు హౌస్ ద్వారా గ్రామాలకు నీరును అందిస్తున్నారు. ప్రక్రియను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు జిల్లాలోని అధికారులతో రివ్యూ నిర్వహించడం జరుగుతుందని, ప్రస్తుత రామన్ పాడు రిజర్వాయర్ లో 28 ఎం సి ఎఫ్ నీరు ఉందని, దీని సామర్థ్యం 299 ఎంసీఎఫ్ గా పేర్కొన్నారు. ఇట్టి నీరు మనకు వేసవికాలం వరకు నీరు సరిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఇటీ నీటి సరఫరాకు నిరంతర పర్యవేక్షణకు ఆర్ డబ్ల్యూఎస్ డిపార్టెంట్ నుండి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పంటలు కూడా పూర్తయినవని కావున త్రాగునీరుకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏఈ రామకృష్ణ, మెగా రెడ్డి ,జగన్మోహన్ రెడ్డి, మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.

అమరులకు నివాళులు

- అగ్నిమాపక కేంద్రంఅధికారి జే శ్రీనివాసరావు.



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం ఉదయం అగ్ని మాపక కేంద్రం నందు ముంబై విక్టోరియా డాక్ యార్డులో ఒక నౌక అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసవులు బాసిన 66 మంది అగ్నిమాపక సిబ్బందికి వారి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందని స్టేషన్ ఫైర్ అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం కేంద్రంలో ఎగ్జిబిషన్ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా అగ్ని నియంత్రణ వస్తువుల గురించి పట్టణ ప్రజలకు తెలియజేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకులు జై శ్రీనివాసరావు, సిబ్బంది సంజీవరెడ్డి, రాములు, సందీప్ కుమార్ రెడ్డి, వెంకట నరసింహ, భానుచందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ పెళ్లిరోజు వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన యూత్ సభ్యులు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల ఎంపిపి జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ పెళ్లిరోజు వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకును కట్ చేయించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జగదీష్,వడ్డే కృష్ణ,హనుమాన్ రావ్ ,వడ్డే రాములు,ఆవుల రాఘవేంద్ర,మహేష్,రాములు,రాజేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల నియోజకవర్గ కేంద్రం మక్తల్ నియోజకవర్గం కి చెందిన బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన మాదిరెడ్డి జలంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాదిరెడ్డి జలంధర్ రెడ్డి 2018లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 31, 258 ఓట్లతో అప్పటి చిటెం రామ్మోహన్ రెడ్డి పై రెండవ స్థానంలో నిలిచాడు. 2019లో బిజెపిలో చేరి గత అసెంబ్లీ ఎన్నికలు బిజెపి తరపున పోటీల్లో నిలబడి మూడో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం తన అనుచరుడు జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రస్తుత మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి , జితేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.దీనితో ఆయన అనుచరులు కొంత నిరాశకు గురి అయ్యారు.



అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ- వనపర్తి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ ఆవరణలో నిర్వహించిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్‌తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అంటరాని తనం, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంతకుముందు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నుషితా, ఏడీ మల్లికార్జున, జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

సమ సమాజ స్థాపనకు అహర్నిశలు శ్రమించి భారత రాజ్యాంగాన్ని రచించి దశ దిశ నిర్దేశం చేసిన ప్రపంచం మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వనపర్తి



ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి నవ భారత నిర్మాణానికి దశ దిశ నిర్దేశించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన సాధించిన నాడే ఆయనకు నిజమైన నివాళి లభిస్తుందని, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కషి చేయాలని ఆయన సూచించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడదామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని వరల్డ్ నాలెడ్జ్



"డే" గా ప్రపంచమంతా జరుపుకోవడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల ద్వారానే నేడు ప్రతి ఒక్కరూ అనేక రంగాల్లో ముందుకెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఓటు హక్కు అనే ఆయుధంతో అవినీతి నిర్మూలన, ప్రజాస్వామ్య నిర్మాణానికి శ్రీకారం చుట్ట వచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు ను కల్పించిన గొప్ప మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి చరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కష్ణ, ప్రేమ్ యాదవ్, చరణ్ యాదవ్, సర్దార్, రాము, షాన్, గోపాల్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎం, రాములు మరణం పార్టీకి తీరని లోటు: సీపీఐ(ఎం)



నవతెలంగాణ- వీపనగండ్ల



ప్రజా ఉద్యమాలకు , పార్టీకి, రాములు తీరని లోట ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో ఆదివారం ఎమ్ ,రాములు సంస్మరణ సభ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరయ్యారు. ఎమ్, రాములు చిత్రపటానికి ఆయనతోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ్ జ్యోతి, జిల్లా కార్యదర్శి ఎండి, జబ్బర్, పార్టీ సీనియర్ నాయ కులు రామ్ రెడ్డి నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజ నేయులు, మేకల ఆంజనేయులు, బాల్ రెడ్డి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మి ,రాజు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో రాములు అమర జీవి అని, ధన్యజీవిని ఆయన అనారోగ్యంతో 63 ఏళ్ల వయసులో మరణించడం బాధాకరణమన్నారు.ఆయన విద్యార్థి ఉద్యమం లోనూ, ఉపాధ్యాయ ఉద్యమంలోనూ ,సైన్స్ ఉద్యమంలోనూ ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని, కొనియాడారు. నమ్మిన మార్క్స్ లిస్ట్ సిద్ధాంతాన్ని అవపాసన పట్టారని, అనేక మంది పార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలకు కులం ,కుల స్వతంపై, మతం మతతత్వంపై శాస్త్రీయ అవగాహన పై కార్యకర్తలకు క్లాసులు బ్రోధించా రన్నారు. జిల్లా స్టడీ సర్కిల్లో రెగ్యులర్గా విద్యార్థిగా ఉండేవారని, నిత్యం అధ్యయన శీలని కొనియాడారు. ఆయన లేని లోటు కుటుంబంతో పాటు పార్టీ, ప్రజా సంఘాలకు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు . బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించే వారిని ఇడి, ఐటి, సిబిఐ తదితర స్వతంత్ర సంస్థల ద్వారా వేధింపు చేయడం బిజెపి వైపు వస్తే నీతి పరులు అయి పోవడం, వెంట ఉంటే నీతిపరులని, బిజెపి వేల్పల ఉండి వ్యతి రేకిస్తే అవినీతిపరులని జైల్లో పంపుతున్నారని అన్నారు అనం తరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి, జబ్బర్ మాట్లాడుతూ ఎం, రాములు అత్యంత క్రమశిక్షణ కలిగిన పోరాటయోధుడని, సూటిగా ఉన్న విషయాలను ఉన్నట్లుగా మాట్లాడే వారిని నిత్యం అధ్యయనశీలని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి నాగిరెడ్డి భాస్కర్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, పుట్ట ఆంజనేయులు, మేకల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మి, కృష్ణయ్య మహబూబ్ పాషా, ఎం రాజు వేణుగోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, మండల నాయకులు వి కృష్ణయ్య, బాల గౌడ్ నాగరాజు ఆశన్న నిరంజన్ నాయకులు నాయకులు సాయి లీల రేణుక రేణుక వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమానత్వమే అంబేద్కర్ ఆశయం : కేవీపీఎస్



వనపర్తి : భారతదేశంలో ఉండే ప్రతి మనిషీ ఆర్థిక అసమానతలతో సంబంధం లేకుండా అందరూ సమా నత్వంతో కూడి ఉండటమే డాక్టర్ భీంరావు అంబేద్కర్ ఆశయమని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కేవీపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మురళీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా కెవీపీఎస్ ఆత్మ గౌరవం.. సమా నత్వం కోసం జరిగే ఉద్యమాలలో కెవిపిఎస్ ముందుం టుం దన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని అనుసరిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడు తోం దన్నారు. ప్రజలను కుల మతాల పేరు చెప్పి విభజన చేస్తున్నా రన్నారు. కుటిల రాజకీయ నాయ కులకు మనుషులందరూ ఒక్కటే.. వారిలో ఉన్న రక్తం ఒక్కటేనని, ఆపదలో ఉన్న మనుషులను రక్తం కాపా డుతుందన్నారు. రక్తదాన కార్యక్రమం ద్వారా ఎంతోమందిని రక్షించవచ్చన్నారు. డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆలోచనకు.. ఆచరణకు నిబద్ధతతో పని చేస్తున్న సంఘం కేవీపీఎస్ అన్నారు. మనుషులంతా సమానమని, అందరి రక్తం ఒక్కటేనని సైన్స్ చెపుతుందన్నారు. అందరం కలిసి సామాజిక సమానత్వం కోసం పని చేయాలన్నారు. రక్త దానం చేస్తే మనుషులను రక్షించవచ్చన్నారు. కార్య క్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, టిబి, లెప్రసీ జిల్లా ప్రోగ్రాం అధికారి, రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి కష్ణ సాగర్, గాయకుడు సత్తార్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంధం భగత్, దయ్యపు రాధాకష్ణ, వెంకట్ రాములు, మురళి, గంధం నాగరాజు, సాహితీ కళా వేదిక నాయకులు బండారు శ్రీనివాస్, శంకర్ గౌడ్, వ్యకాస జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, రాము, గంగన్న,జెవివి నాయకులు రవికుమార్,పాల్గొన్నారు.

వాడవాడల అంబేద్కర్ జయంతి

వనపర్తి : పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాభవన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ లు మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన మార్గంలో మనమందరం నడవడమే ఆయనకు మనం అర్పించే నిజమైన ఘన నివాళి అన్నారు.

పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో : వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. వనపర్తి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రమాదంలో అంబేద్కర్ ఆలోచనా విధానం : ఎన్నో ఆశలు, ఆశయాలతో ప్రజల కోసం, ప్రజలచేత, ప్రజలే పాలకులుగా హక్కులు కల్పించిన ర్యాంగం, అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రమాదంలో పడబోతోందని, దానిని ప్రజలు రక్షించుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు యం.ఏ ఖాదర్ పాష అన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి : వనపర్తిలో సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌకులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను సాధిస్తామని, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుతామని నినాదాలు చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ గోపాలకష్ణ, రమేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎర్ర కురుమల నాయకులు కొండన్న, రాంబాబు, మద్దిలేటి పాల్గొన్నారు.

తెలంగాణ భవన్లో రావుల నివాళి : రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్లో డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి, పలు కార్పొరేషన్



చైర్మన్లు, బాలమల్లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అఖిల పక్ష ఐక్య వేదిక ఆధ్వర్యంలో నివాళి : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కొత్తగోల్ల శంకర్, రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు శివ నాయక్, దళిత సంఘం రాష్ట్ర నాయకులు గంధం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో : వనపర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు బి రాములు, మాజీ జెడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడన్నారు. ఆవుల శ్రీనివాసులు, కాగితాల లక్ష్మయ్య, దస్తగిరి, డి బాలరాజ్, ట్రాక్టర్ బాలయ్య, హుస్సేన్, గంధం కృష్ణయ్య, కొత్త గొల్ల శంకర్, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : మండల కేంద్రంతో పాటు అజ్జకోలు,దుప్పల్లి,దంతనూర్,కొత్తపల్లి, రామన్ పాడ్ తదితర గ్రామాలలో ఆదివారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఎంపిపి జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ,జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు పార్టీల నాయకులు,ఎమ్మార్పిఎస్, కేవిపిఎస్ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

మదనాపురం : మదనాపురం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం నాడు అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తపల్లి గ్రామంలో పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కురుమూర్తి దేవస్థాన కమిటి మాజీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అదేవిదంగా మదనాపురం మండల కేంద్రంలో ఎంపీపీ జన్ను పద్మావతి వెంకట్ నారాయణను ఘనంగా శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పెబ్బేరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పెబ్బేరు పురపాలక కేంద్రంతో పటు మండలంలోని అన్ని గ్రామాలలో వాడ వాడల అంబేద్కర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ ఉత్సవ విగ్రహం ఊరేగింపుగా పట్టణంలో తిరుగుతూ నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కరుణశ్రీ ,వైస్ చైర్మన్ కర్రి స్వామి, కౌన్సిలర్లు అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు, సంఘంనాయకులు యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పెబ్బేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు. తోమాల పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ అరుణ మధు, ఎంపీటీసీ లావణ్య మొగులయ్య, పూలమాలలు వేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్, కాంగ్రెస్, బి ఎస్ పి, పార్టీల నాయకులు యువకులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణ మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆదివారం బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి హాజరైనారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..అంబేద్కర్ బిక్ష వల్లనే తాను ఎమ్మెల్యే అయినానని ఆయన రాసిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి కే నాగరాజుగౌడ్ ,నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ,ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పెబ్బేరు : భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో యువజన సంఘం సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహాలకు, పూలమాలవేసి నివాళులర్పించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధి లోని దేవరపల్లి గ్రామంలో మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ఆదివార మధ్యాహ్నం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ,ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీని వాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా ,జిల్లా నాయకులు బదిలీ గంగాధర్ గౌడ, నియో జకవర్గం నాయకులు తులసిరాజ్, మొగిలి గంగాధర్ గౌడ్‌పాల్గొన్నారు.

అమరచింత మండల పరిధి లోని వివిధ గ్రామాలలో ఆదివారం అంబేద్కర్ జయంతీ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలోపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్షి ఆయాబ్‌ఖాన్ ,అమరచింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్,బీసీ నాయకులు విష్ణు,ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

వంద పడకల ఆస్పత్రిని అందుబాటులోకి తెస్తాం

- మాతా శిశు సంక్షేమ ఆస్పత్రిని సందర్శించిన మంత్రి జూపల్లి



నవతెలంగాణ- కొల్లాపూర్

వంద పడకల ఆస్పత్రిని త్వరలో ప్రజలకు అందుబాటులోకి ఎక్సైజ్ పర్యాటక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఆయన కొల్లాపూర్ సమీపంలో ఉన్న వంద పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని పర్యవేక్షించారు. ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చేస్తానన్నారు. మాత శిశు సంక్షేమ ఆస్పత్రిని సందర్శించారు. అక్కడ పేషంట్‌లకు జరుగుతున్న వైద్య సదుపాయాలు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ఆస్పత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్‌లు, మండల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఉప్పునుంతల

మండల పరిధిలోని తాడూరులో ఆదివారం బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య పాల్గొన్నారు. అనంతరం ఈదమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమూహ గానం కర పత్రాలు ఆవిష్కరణ



నవ తెలంగాణ- కందనూలు

'సమూహ' సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 21న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 9గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సామూహిక కవి గానం ఉంటుంది. ప్రజాస్వామిక, లౌకిక, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కలం గళం ఎత్తుతున్నారు కవులు. కవి గాయకులు తమ వంతు రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రయత్నం చేయడంలో భాగంగా ఈ సామూహిక కవిగానం ఉంటుందని సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గుడిపల్లి నిరంజన్ తెలిపారు. సివిల్ సొసైటీ పొందాల్సిన పౌరహక్కులు కొన్ని రాష్ట్రాలలో ప్రమాదంలో పడ్డాయి. అంబేద్కర్ స్ఫూర్తితో తెలుగు కవులుగా కవిత్వంతో పాటలతో ప్రమాదంలో పడ్డ ప్రజాస్వామ్యాన్ని, భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుకోవడానికి తమవంతు బాధ్యత కవులు నెరవేరుస్తున్నారు. 'సమూహ' సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగే ఈ రాష్ట్రస్థాయి కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కవులను, ప్రజాస్వామిక వాదులను, కవిగాయకులను గుడిపల్లి నిరంజన్ ప్రకటనలు తెలిపారు. కార్యక్రమంలో కవులు మద్దిలేటి, గౌస్, పాషా, వెన్నచర్ల తిరుపతయ్య, డీటీఎఫ్ నాయకులు లక్ష్మణ్ నాయక్, యూటీఎఫ్ నాయకులు శ్రీధర్ శర్మ గోవర్ధన్, డీటీయూ నాయకులు కొంగరి జానయ్య, కూరాకుల అంజనేయులు, నలవాల అర్జున్, పచ్చిపాల సుబ్బయ్య, సైదులు, విష్ణు, జయశంకర్, తదితరులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- కొల్లాపూర్

డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో అంబలి కేంద్రం కొల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్‌లు, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు తల్లి తండ్రులు రత్నమ్మ, శేషగిరి రావు స్మారకార్థం కొల్లాపూర్ పోస్ట్ ఆఫీస్ ముందర నిర్వహిస్తున్న చలివేంద్రంలో ఆదివారం బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రత్నగిరి పౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ప్రారంభించారు.

అచ్చంపేట జర్నలిస్టుకు ఉగాది పురస్కారం.



నవతెలంగాణ- అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో వివిధ సామాజిక రంగాలలో సేవలు అందిస్తున్న అచ్చంపేట జర్నలిస్టు చందునాయక్‌కు ఆదివారం హైదరాబాదులో ఉగాది పురస్కారం అందజేశారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయా రంగాలలో సేవలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న వారిలో 40 మందిని గుర్తించి బేగంపేట ఆదివారం టూరిజం ప్లాజా నందు ఉగాది పురస్కారాలు-2024 అందజేశారు. రాష్ట్ర హైకోర్టు జడ్జి పెరుగు శ్రీసుధా, విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ పొన్నూరు మదన్మోహన్, రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీకాంతం చేత అవార్డులు ప్రధానం చేశారు. విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా అవార్డులు అందజేశారు. జర్నలిజం, ఇన్సూరెన్స్ రంగంతో పాటు ఆయా సామాజిక సేవా రంగాలలో సొసైటీకి అందిస్తున్న సేవలను గుర్తించి ఇంత మంది ప్రముఖుల మధ్య తనకు అవార్డు ఇవ్వడం గర్వంగా ఉందని చందు నాయక్ ఆనందం వ్యక్తం చేశారు. నా ఎదుగుదలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని జొన్నల బోగుడలో సూర్య రవీందర్ గౌడ్ అనే వ్యక్తి మృతి చెందారు. ఆయన దశదినలో పెద్దకొత్తపల్లి జై గౌడ్ మండల కమిటీ సభ్యులు పాల్గొని బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం జై గౌడ్ ఉద్యమ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌండిన్య గుండ్రాతి నారాయణ గౌడ్ ఆదివారం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమ మండల అధ్యక్షుడు టమటం యుగంధర్ గౌడ్, జై గౌడ్ యువత అధ్యక్షులు కాటమోని శ్రీధర్ గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు సూర్య లింగస్వామి గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగా లింగస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి లింగాల చక్రధర్ గౌడ్, ఉపాధ్యక్షుడు తమటం రామన్ గౌడ్, మండల కార్యదర్శి పలుస రాజు గౌడ్, యువత ప్రధాన కార్యదర్శి కట్టా రమేష్ గౌడ్, మండల యువత కార్యదర్శి సూర్య నరేందర్ గౌడ్, జై గౌడ్ ఉద్యమ మండల కోషాధికారి గుండ్రాతి సత్యం గౌడ్, యువత మండల కోషాధికారి బొడ్డు గోపి గౌడ్, గుండ్రతి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రేకుల్గి(జహీరాబాద్) బయలుదేరిన జైభీమ్ దీక్షా సమితి సభ్యులు



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

పట్టణంలో జైభీమ్ దీక్షా సమితి ఆధ్వర్యంలో నెల రోజుల నుండి వేసిన భీమ్ దీక్షలు విరమించడానికి రేకుల్గి (జహీరాబాద్) బుద్ధ విహార్‌కు వెళ్తున్నట్లు సమితి వ్యవస్థాపకులు, రాష్ట్ర నాయకులు వంకేశ్వరం నిరంజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు 50మంది యువకులతో నెల రోజుల నుండి వేసిన భీమ్ దీక్షలు విరమించడానికి రేకుల్గి(జహీరాబాద్) బుద్ధ విహార్‌కు వెళుతున్నామన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ ఆలోచనా విధానంతో, మహనీయుల జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఈ సందర్భంలో యువకులలో వారి త్యాగాల స్ఫూర్తిని కలిగించి, కులమతాలకతీతంగా, ఆర్థిక అసమానతలు లేని రాజ్యం ఏర్పాడాలన్నది భీమ్ దీక్ష ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో దీక్ష సమితి అధ్యక్షులు దేవరపాగ బంగారయ్య, ప్రధాన కార్యదర్శి కొత్త పరశురామ్, సీనియర్ దళిత నాయకులు వి.విష్ణుమూర్తి, డి.రాంచందర్, కొత్త గంగాధర్, మాజీ ఎంపీటీసీ, వంకేశ్వరం వెంకటస్వామి, వై.నిరంజన్, మిద్దె భాస్కర్, వంకేశ్వరం శ్రీనివాసులు, సీనియర్ దళిత నాయకులు మిద్దె వెంకటస్వామి, పల్లె బంగారయ్య, తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి



కందనూలులో..



కందనూలులో..



తిమ్మాజిపేటలో..

నవ తెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామ్‌లాల్‌తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ దగ్గర టౌన్ అమాలి ఆఫీస్ దగ్గర, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో, కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, టౌన్ హమాలి నాయకులు రామస్వామి, శ్రీనివాసులు, శేఖర్, కృష్ణయ్య, వెంకటయ్య, బాలస్వామి, ధర్మయ్య, శ్రీనివాసులు, వెంకటస్వామి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గుంపెల్లి అశోక్, పొందిల రామయ్య, కాశన్న, సత్యనారాయణ, మధు చారి, క్రాంతి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, కేవీపీఎస్ నాయకులు హనుమగళ్ళ సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఘనంగా డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి శ్రీధర్, వెంకటశెట్టి, వెంకట శెట్టి, నరసయ్య, మండల కార్యదర్శి ప్రభాకర్, బాలస్వామ, యుగంధర్ రెడ్డి, వేణుగోపాల్, కృష్ణయ్య, బాలస్వామి రావు, సాయి రెడ్డి, బాలస్వామి రావు, సుదర్శన్ గౌడ్, బీఆర్ఎస్‌పీ నుంచి శ్రీనివాస్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. అదేవిధంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. కార్య క్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, బీసీ సేన పట్టణ అధ్యక్షుడు కొత్ర శ్రీనివాసులు, బహుజన రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కే దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు, యువకులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : మండలంలోని యన్మన్‌బెట్లలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంచాల పుల్లయ్య, మాజీ సర్పంచ్ పాశం నాగరాజు, అలంపూర్ శ్రీనివాసరావు, మంచాల చిన్న వెంకటస్వామి, మీసాల రాజు, కోళ్ల అర్జున్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణంలో నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అలాగే మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ, మండల నాయకులు జల్లాపురం సురేందర్, బత్తిని రాజు, సాయి ప్రసాద్, పాండు పాల్గొన్నారు.

అచ్చంపేట : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మెపతయ్య గోపాల్ రెడ్డి, కాశన్న యాదవ్, అంతటి మల్లేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ నాయక్, దళిత సంఘాల నాయకులు కుంద మల్లికార్జున్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, జిల్లా నాయకులు సౌట కాసిం, తదితరులు ఉన్నారు.

బల్మూరు : మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, యువజన సంఘం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొని పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చంద్రమౌళి, యువజన సంఘం మాజీ అధ్యక్షులు సత్యనారాయణ, శ్రీశైలం, బాలస్వామి, బసవయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి రామస్వామి, సీపీఐ(ఎం) నాయకులు శంకర్ నాయక్, బీసీ నాయకులు వెంకట య్య, తిరుపతయ్య, ఆంజనేయులు, వెంకట్ నారాయణ, తిరుపతయ్య, ఖదీర్, ఎంపీటీసీ వెంకటమ్మ, మాజీ సర్పంచ్ శివశంకర్, సత్యనారాయణ, వెంకటయ్య పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. మండల కేంద్రంతో పాటు నంది వడ్డెమాన్, పాలెం, మంగనూర్, మహాదేవన్ పేట, శాయిన్‌పల్లి, వట్టెం, గుడ్లనర్వ, పోలేపల్లి, గంగారం, కారుకొండ తాండ తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పలువురు నాయకులు, అధికారులు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా కో-కన్వీనర్ మంగి విజయ్, ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, ఆర్ అండ్ ఆర్ కాలనీ మాజీ సర్పంచులు రమణి రామునాయక్, అవంతి శంకర్, ఎంపీటీసీలు ఊశన్న, మిద్దె మల్లేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కరిగిళ దశరథం, బత్తుల వెంకటేష్, నిరంజన్ యాదవ్, జుర్రు కృష్ణ, మార్కండేయ్య, అనిల్ గౌడ్, ఊర్కొండ రఘుబాబు, మంగి విల్సన్, నరేందర్, మంగి రాజు, రాంచందర్, మోహన్, శివ, పరుశరాములు, భాస్కర్ పాల్గొన్నారు.

తాడూరు : మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని ఆయా గ్రామాలలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం వివిధ గ్రామాల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు గడ్డం బంగారయ్య, మహేష్, గడ్డం విజయ్, సీనియర్ నాయకులు గడ్డం మాషన్న, మీసాల దేవయ్య, ఎంపీటీసీ చందా రేణుక మల్లయ్య, కోటేశ్వర్, సత్తి రాజు, భీమయ్య శేఖర్, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండలం కేంద్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ యువకులు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువత అధ్యక్షులు జయసేన రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, స్వామి, వెంకటేష్, దానం జగన్, రాజు, కాళ్ళ రాజు, సురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ బహదూర్, దానం బాలరాజ్, దేవ స్వామి రావుఫ్, మదవులు దామోదర్ రెడ్డి, మల్లయ్య గౌడ్, బెన్నీ వున్నారు.

కోడేరు : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ, లిటిల్ సోల్జర్స్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రాల్లోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముచ్చబోతు శంకర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మారేడు యాదగిరి, మండలం వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు ఇరుగుదిండ్ల మల్లేష్, జనరల్ సెక్రటరీ జెరుపటి రాజు, మాల మహానాడు జిల్లా సలహాదారు తలారి లక్ష్మణ స్వామి, జిల్లా సెక్రటరీ జట్టి కురుమయ్య మండలం వడ్డెర సంఘం మాజీ అధ్యక్షులు చిన్న సుల్తాన్, ఎం.శివ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో బర్రెలక్క శిరీష, వెంకటేష్, బాలకృష్ణ, శ్రావణ్, బుగ్గ స్వామి, సురేష్, ఓంకార్, బతుకమ్మ, మౌనిక పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మండల నాయకులు పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, పెద్దకొత్తపల్లి మాజీ గ్రామ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస యాదవ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బాల స్వామి, వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, సీనియర్ నాయకులు గోపాల్ రావు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని చంద్రకల్, మరికల్, ముష్టిపల్లి, కల్వకోలు, వెనజర్ల, పెద్దకారపాముల, యాపట్ల, జొన్నల బగుడా, బాచారం, దేవుని తిరుమలాపూర్, సాతాపూర్ తదిత గ్రామాలలో కూడా డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే పలు సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తగిలి వెంకటస్వామి, ఎంపీటీసీ బెట్టరి రేణుక నాగరాజు, ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సల్వాది వెంకటస్వామి, సల్వాది కృష్ణ, చంద్రయ్య, హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిడుగుండ కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం మల్లికార్జున్, కల్వకోల్ ఫోటోగ్రాఫర్ విజయకుమార్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేదికలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు కురుమయ్య, అడ్వకేట్ బాలస్వామి, పసుపుల రాజు, శంకర్ అడ్వకేట్, అడ్వకేట్ కిరణ్, బత్తిని వెంకటేష్, సూరి, బాలరాజు, పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో, ఎంపీడీవో, కంసానిపల్లి, తాడూర్, రాయిచేడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.

కల్వకుర్తి : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని కల్వకుర్తి పట్టణంలో పలు పార్టీలు ప్రజా సంఘాల నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అంజనేయులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ మల్లయ్య, తదితర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, యూటీఎఫ్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో..



కల్వకుర్తిలో..



తెలకపల్లిలో..

పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకే రాజకీయాల్లోకి వచ్చా

- బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ- వంగూరు

పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకే రాజకీయాల్లోకి వచ్చానని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంకా ఆరు సంవత్సరాల ఉద్యోగం సర్వీస్ ఉన్నప్పటికీ పేద ప్రజల కోసం నేను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. మిగతా రెండు పార్టీల అభ్యర్థులతో పోల్చుకుంటే నిరుపేద కుటుంబంలో పుట్టి చదువులో పెద్ద చదువులు చదివిన నేను పేద ప్రజలకు సేవ చేయటానికి ముందుకు వచ్చానన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి స్థానికేతరుడని అలాంటి అభ్యర్థిని గెలిపించుకుంటే ప్రయోజనం శూన్యమన్నారు. అయినా కూడా గతంలో ఎంపీగా ఉండి నాగర్ కర్నూల్ జిల్లాకు ఓరగ పెట్టింది ఏమీ లేదన్నారు. ఢిల్లీ అధికార ప్రతినిధి ఉండి కూడా సంచులు మోసినాడే తప్ప ప్రజలకు ఒరగబెట్టింది లేదని ఆయన ఎద్దేవా చేశారు. అదేవిధంగా బీజేపీ, కాంగ్రెస్ ఒకటేనన్నారు. కావున నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే పేద ప్రజల యొక్క గొంతునై నేను పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అధ్యక్షులు గువ్వల బాలరాజు, నవీన్ కుమార్ రెడ్డి, ప్రసాద్ రావు, మాజీ మండల అధ్యక్షులు గణేష్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లయ్య, లాలు యాదవ్, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్, టౌన్ ప్రెసిడెంట్ జంగయ్య,



ఎల్లా గౌడ్, సాయిలు, సైదులు, జగన్, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించిందని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉప్పునుంతలలో కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండలస్థాయి ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలకు పురుషులతో సమానమైన హక్కులు ఇవ్వడం కోసం, పార్లమెంటులో హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెడితే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుందని విమర్శించారు. పార్టీ నేతలు భారాస నాయకులను ఎన్ని ప్రలోభాలు పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ అభివృద్ధికి రూ.4వేల కోట్లు కేటాయించిండు కానీ, పుట్టిన గడ్డ అచ్చంపేట అభివృద్ధికి నిధులు కేటాయించకుండా మొండి చెయ్యి చూపారన్నారు. నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలను జరుపుతూ దౌర్జన్యం చేస్తే సహించమన్నారు. భారాస హాయంలో వందలాది ఎకరాలకు సాగునీరు అందించేలా తాడూరు, వెల్టూర్, లతీపూర్, పులిజాల చెరువులు నింపిన ఘనత తమ పార్టీదేనన్నారు. ఉమామహేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే దాకా ప్రభుత్వంతో పోరాడుతామన్నారు. కులాలు, మతాల పేరుతో ఎన్నికల్లో మభ్యపెట్టే పార్టీలను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఇంఛార్జి నవీన్ కుమార్, అభిలాష్ రావు, మండల అధ్యక్షులు రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే : ఎమ్మెల్యే

నవతెలంగాణ- తెలకపల్లి

కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు సంక్షేమం సాధ్యమని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కే.రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చేరుకున్న వారు పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలతో ప్రతి పేదవానికి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీగా డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కే.దామోదర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి మల్లురవి, జడ్పీటీసీ సుమిత్ర, ఎంపీపీ కొమ్ము మధు, ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల



ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అధిక మెజార్టీతో గెలిపించాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచికుల్లా రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం రోడ్ షోలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మల్లురవి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మండల పార్టీ నాయకులకు కలిసి నిర్వహించారు. ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవికి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ బహదూర్, దానం బాలరాజు, మల్లయ్య గౌడ్, మదవులు దామోదర్ రెడ్డి, బెన్నీ ముబారక్, బైరాపాగా రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడూరు : గెలిపించండి అభివృద్ధి చేస్తా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి అన్నారు. మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ మళ్లీ గెలిపించండి అభివృద్ధి చేస్తానన్నారు. బడుగు బలహీన అభ్యర్థిగా ఎల్లప్పుడూ మీ సమస్యల పరిష్కారానికై ముందుంటానన్నారు. గెలిపించి పార్లమెంటుకు పంపించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి, తాడూర్ జడ్పీటీసీ రోహిణి, తెలకపల్లి జడ్పీటీసీ సుమిత్ర, వల్లపు రెడ్డి, సంద మల్లయ్య, బస్సరి మల్లేష్, వంక నారాయణ, మాజీ సర్పంచ్ కుర్మయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





సీఎం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



నారాయణపేటటౌన్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి సోమవారం రానున్న సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించి రౌండ్ సర్కిల్లో బారికేడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మినీ స్టేడియం గ్రౌండ్లో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి, వీఐపీ గ్యాలరి, పబ్లిక్ గ్యాలరీ, మీడియా గ్యాలరీ, బారికెడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్ బందోబస్తు, వీఐపీ కాన్వాయ్ కు బందోబస్తు, పార్కింగ్ డైవర్షన్ మొదలగు విషయాలపై పోలీసు అధికారులకు భద్రత పరమైన సూచనలు సలహాలు చేశారు. ఎస్పీ తో పాటు డీఎస్పీ ఎన్. లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, కాంగ్రెస్ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్య సేవకులకు వైద్య విజ్ఞాన సదస్సు



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న సత్యనారాయణ స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం జిల్లా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నితిన్ ఆస్పత్రి మహబూబ్‌నగర్ డాక్టర్ నితిన్ తేజ రెడ్డి, కంటి వైద్యులు డాక్టర్ గౌతమి రెడ్డి గ్రామీణ వైద్య సేవకులకు పలు సూచనలు సలహాలు చేశారు. గర్భిణులకు రక్తహీనతపై తగు జాగ్రత్తలు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సిం గరావు, జమీర్ పాష ఖాసీం, వెంకట్రాములు, చింతలయ్య, మనోహర్ లాల్, సత్య కుమార్, శ్రీనివాస్, నారాయణరావు, హుస్సేన్ పాషా, నాగమణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శం అంబేద్కర్

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్ మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, నర్సింహ, శివశంకర్, స్పెషల్ పార్టీ పోలీసులు, ఆర్మడ్ రిజర్వు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో..

అందరికీ ఆదర్శం అంబేద్కర్ అని షెడ్యూలు కులాల అభివృద్ధి జిల్లా అధికారిణి కన్యా కుమారి అన్నారు. ఆదివారం డా.బీ ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూలు కులాల అభివృద్ధి జిల్లా అధికారిణి మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ భవిష్యత్‌కు దిక్సూచిలా మారిందని అన్నారు. దేశం కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ. హరినాథ్ రెడ్డి, ఏటీఓ యాదగిరి, కార్మిక శాఖ అధికారి రాజ్ కుమార్, ఎస్సీ వసతి గృహాల వార్డెన్లు, అంబేద్కర్ సంఘం సభ్యులు, శరణప్ప, సూర్యకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతిని సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రామ రెడ్డి , సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ పాలనలో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి ముప్పు పొంచి ఉన్నదని అన్నారు. అసమానాలతో కూడుకొని ఉన్న మనుధర్మ శాస్త్రాన్ని పునః ప్రతిష్ఠించాలని తిరోగమన శక్తులు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ప్రతి భారతీయ పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడేందుకు ముందుకు రావాలన్నారు. జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సేకు జై కొట్టే పరిపాలనను చూస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో భారత రాజ్యాంగాన్ని మార్చే శక్తులు ముందుకొస్తున్నాయని వాటిని ప్రతిఘటించాలన్నారు. బొగ్గు విద్యుత్, విమాన యానం, పోస్టల్ ,బ్యాంకింగ్ తదితర ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సాయిలు, హనుమంతు, నాగరాజు, అశోక్, రాజు, వడ్డె సత్తెప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో ..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కేవీపీఎస్ ఆధ్వర్యంలో దామరగిద్ద మండలం ఉద్మలగిద్ద గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ పాలనలో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి ముప్పు పొంచి ఉన్నదని అన్నారు. మతోన్మాద బీజేపీ ఆర్థిక విదానాల కారణంగా సంపన్నుడు మరింత సంపన్నుడవుతున్నాడని, పేదవాడు మరింత పేదవాడుగా మారుతున్నాడని అన్నారు. మైనార్టీ లపై మహిళలపై దాడులు పెరిగాయన్నారు. ప్రతి భారతీయ పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని కోరారు. జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సేకు జై కొట్టే పరిపాలనను చూస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో భారత రాజ్యాంగాన్ని మార్చే శక్తులు ముందుకొస్తున్నాయని వాటిని ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు రఘు పాల్ ,సిపియం గ్రామ కార్యదర్శి ప్రకాష్, డివైఎఫ్ఐ నాయకులు హన్మంతు, దొబ్బలి మల్లేష్ , జిల భీంశప్ప, బుగ్గప్ప, నర్సిములు, కాశప్ప , డిగోపాల్ అశోక్, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఉట్కూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి, బాల్ రెడ్డి , ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి , ఎల్కోటి జనార్దన్ రెడ్డి , కొక్కు శంకర్ , కొక్కు లింగం , దుర్గం శ్రీనివాస్ , అజీమ్ , అర్జుత్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

చిన్నపొర్లలో..

మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలవేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి రాజకీయ, ఆర్థిక , సామాజిక రంగాల్లో సమన్యాయం ఉండాలని రాజ్యాంగాన్ని నిర్మించిన రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాలకృష్ణ , శంకర్ , గ్రామస్తులు , ఎస్ఎం షకీల్ జావీద్ డాక్టర్ మక్బూల్ పాషా , వెంకటి ఇర్షాద్ , సబన్నల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో..

ఊట్కూర్ మండలంలోని కొల్లూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి గీత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బిజ్వార్ తదితర గ్రామాలలో ఘనంగా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

మక్తల్ : అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో డా. బీ. ఆర్ అంబేద్కర్ జయంతిని అంబేద్కర్ భవన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌ను ఉద్దేశించి పలువురు ప్రముఖులు ప్రసంగించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె. కుర్మయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది. అంబేద్కర్ దళిత, పీడిత ప్రజానీకంకు నిత్యా చైతన్య స్ఫూర్తి అని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కుర్మయ్య పేర్కొన్నారు. సమాజంలో కులాలు, వర్గాలుగా విడిపోయిన సమాజం అంతరాలు లేకుండా ఉండాలని సామూహిక సహపంక్తి భోజనాలు చేశారని బాబు జగ్జీవన్‌రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు మాట్లాడుతూ అంబేద్కర్ కాంక్షించిన సమ సమాజ నిర్మాణం కోసం పోరాడాలని అన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్‌కు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ఈ సామూహిక సహంపక్తి భోజనాలు చేయడం సమాజ మార్పునకు బీజాలు పడుతూ మార్పును తీసుకెళుతుందని రాజకీయ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. బీజేపీ రాష్ట్ర నాయకులు బీ. కొండయ్య హాజరై మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లి సమాజ చైతన్యంకు కృషి చేయాలని, అంబేద్కర్ కొన్ని వర్గాల ప్రజలుగా చిత్రీకరణకు గురిచేయకుండా అందరివాడుగా చూడాలని పేర్కొన్నారు. మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప జ్ఞానానికి చిహ్నం అని పేర్కొన్నారు. అంబేద్కర్ సంఘం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామం అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా ,తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలి హరి, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, ఇండిపెండెంట్ అభ్యర్థి రామలింగం, సీపీఐ జిల్లా నాయకులు కొండన్న, బీజేపీ జిల్లా భాద్యులు కర్ని స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్డర్ తాయప్ప, వాకిటి శ్యామ్, మాజీ వార్డు మెంబెర్ గొల్లపల్లి సూర్యప్రకాష్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు ఆచప్ప, రామనందా, సహాయ కార్యదర్శి దినేష్, జోగి గణేష్, ఎలిగండ్ల బాలప్ప, జుట్ల ఆనంద్, కార్యవర్గ సభ్యులు, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు జీర్గల్ నాగేష్, స్ఫూర్తి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు జె.సాగర్, నవీన్ ,జగ్గాలి తాయప్ప, ఎస్సీ,ఎస్టీ, బీసీ ఉపకులాల ప్రజలు,కేఎన్‌పీఎస్ నాయకులు లింగన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.

మక్తల్ పట్టణములో..

మైనారిటీ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు . అనంతరం బుర్హన్ గడ్డ, మెయిన్ రోడ్ నందు మంజూర్ ఇలాహి ఆధ్వర్యంలో ప్రజలకు పండ్లు , జ్యూస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయ కులు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ బడుగు,బలహీన వర్గాల ప్రజలహక్కుల కోసం పోరాడి ప్రపం చానికి ఆదర్శంగా నిలిచారన్నారు. రాజ్యాంగ నిర్మాత దేశ భవిష్యత్‌ను ముం దుగానే ఊహించి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంజూర్ ఇలాహి ఖాద్రి , అబ్దుల్ రహమాన్ , రహీం పటేల్ , షాలం చావుష్ ,శంషాద్దీన్ నయీమ్ హెూటల్ , మొహమ్మద్ ఫయాజ్ ,మహిమూద్ , జంశీర్ ,రంజాన్ రాజా, అజీజ్ , ఇమ్రాన్ ,మొహమ్మద్ షేక్ సిరాజ్ ,ఖాతాల్, మతపెద్దలు , యువకులు పాల్గొన్నారు.

నర్వ: భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్.అంబేద్కర్ అందరివాడని అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ అన్నారు. అంబేద్కర్ ఒక కులానికో..ఒక వర్గానికో పరిమితమైన వ్యక్తి కాదన్నారు. రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించి సమసమాజ స్థాపనకు పునాది వేసిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. నర్వ మండలంలోని రాయికోడులో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్వ ఎస్ఐ సీహెచ్ కురుమయ్య హాజరై గ్రామ పెద్దలు, తదితర నాయకులతో పాటు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఆయన సూచించిన జ్ఞాన మార్గంలో మనమంతా ముం దుకు వెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నా రులు ఆటపాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అల రించారు. అనంతరం సాయంత్రం అంబేద్కర్ చిత్రపటాన్ని పురవీధుల గుండా ఊరేగిస్తూ జ్ఞానయాత్రను నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కే ఎస్ స్వామి, యం నారాయణ రెడ్డి, ఖాజా మైనొద్దీన్,ఎన్. వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు మల్లేష్, పీ.ఆనంద్, డీ.రాములు, మార్కు, నవుసు వెంకటయ్య, మశన్న, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మ్యాతరి గోపాల్,కే శ్రీనివాసులు, వార్డు సభ్యులు రాము,యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

మరికల్ : అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహి ంచారు. మాదాసి కురువ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడుమూరు బాలరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసి కురువ బం డారి మల్లేష్, బాలరాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని అంబే ద్కర్ ఒక కులానికో..ఒక వర్గానికో పరిమితమైన వ్యక్తి కాద న్నారు. రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించి సమసమాజ స్థాపనకు పునాది వేసిన గొప్పనాయకుడు అంబేద్కర్ అని ఆయన సేవలను కొని యాడారు. కార్యక్రమంలో మాదాసి కురువ బండారి చిన్న మల్లేష్, మాదాసి కురువ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మరికల్ మండల కేంద్రంలో..

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సూర్య మోహన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మహిళా సీనియర్ నాయకురాలు వినీతమ్మ, జె మల్లయ్య, కాటికొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కె మహేష్, కట్టప్ప, కే నాగరాజు, జీ. గోవర్ధన్, రామకృష్ణారెడ్డి, వీ. నాగరాజు, పీ. రఘు, మరికల్ కాంగ్రెస్ పార్టీ మండల గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వంచారు.


నారాయణపేటటౌన్‌లో..


మరికల్‌లో..


నారాయణపేటటౌన్‌లో..


నారాయణపేటటౌన్‌లో..


మక్తల్‌లో..


నారాయణపేటటౌన్‌లో..


ఊట్కూర్‌లో..


మరికల్‌లో..


నర్వలో..

నర్వలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్



నర్వ : నర్వ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. గత 15 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, ఐదు సంవత్సరాల నుంచి నర్వ మండల జెడ్పీటీసీగా కొనసాగుతున్న గవిని జ్యోతి కిరణ్ ప్రకాష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి, పార్టీ క్రియాశీల సభ్యత్వానికి ఆదివారం రాజీనామా చేసినట్లు ప్రకటించారు. పార్టీలో కొనసాగుతూ జెడ్పీటీసీ పదవిలో ఉంటూ కూడా ఎన్నో అవమానాలను ఎదుర్కోవడం జరిగింది అన్నారు. కొందరు నాయకులు కనీస ప్రోటోకాల్ పాటించకుండా, విలువలను ఇవ్వకుండా, కార్యక్రమాలు చేయడంతో ఎన్నో అవమానాలు ఎదుర్కోవడం జరిగిన పార్టీ కోసం పనిచేసే వచ్చిన జెడ్పీ నిధులతో మండలంలోని ఆయా గ్రామాలలో కొంతవరకు అభివృద్ధి పను లను చేయడం జరిగిందన్నారు. గుర్తింపు లేని దగ్గర ఉండి పనిచేయడం కంటే రాజీనామా చేయడం ఉత్తమమని భావించి పార్టీకి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. మా కోసం మా గెలుపు కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకొని తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఊట్కూర్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో1990.1991 సంవత్సరపు పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ గురువులైన మల్లేశం లక్ష్మణ్, లింగారెడ్డి పాల్గొని జ్ఞాపకాలను వారితో పంచుకున్నారు . ఈ సమావేశంలో విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మణ్ రంగారెడ్డి మల్లేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కష్టం లేనిదే ఫలితం రాదని , మీరందరూ కష్టపడి ఇంకా ఉన్నత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు .విద్యార్థులను క్రమశిక్షణతో మెలిగి జీవితంలో స్థిరపడాలని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రేమ భావనతో మెలిగి సమాజం పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు . తన జీవితంలో ఊట్కూర్ గ్రామాన్ని ఎప్పుడు మరువనని అన్నారు. నేను ఇతర గ్రామాల్లో పని చేసే పాఠశాలలో ఉట్కూరు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అందరికీ తెలియజేస్తానని అన్నారు. విద్యార్థులు దాదాపు 30 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఊట్కూరు గ్రామంలోని విద్యార్థుల ప్రేమ అనుభవాలను ఎప్పటికి మరువలేనని పేర్కొన్నారు. ఈ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తెలుగు మీడియం ఉర్దూ మీడియం పాఠశాలల దాదాపు 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి రఘువీర్ శశిధర్ చంద్రప్రకాష్ గోపాల్ నాగేశ్వరరావు శశిధర్ లక్ష్మణ్ బుడ్డారెడ్డి శ్రీనివాస్ తోటప్ప ఖదీర్ మల్లారెడ్డి తుకారాం మంజుల వెంకటేశ్వరమ్మ ఉమామహేశ్వరి వెంకటేశమ్మ భీమమ్మ నారాయణ వెంకటేష్ సయ్య జియా వల్ల హుసేని హమీద్ నరసింహులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బుత్పూర్‌కు పునరావసం ఎప్పుడో..?

- పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం



మక్తల్ : మక్తల్ మండలంలో కాట్రపల్లి ఎర్నగన్‌పల్లి భూత్పూర్ గ్రామాల్లో పర్యటించారు. యువతను రైతులను మమేంకం చేస్తూ ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా నష్టపోయిన గ్రామాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ భూత్పూర్ గ్రామాన్ని పునరాస కేంద్రంగా ఎప్పుడు ప్రకటిస్తారని అన్నారు. దాదాపుగా 15 సంవత్సరాల అవుతున్న భూములు అన్నింటిని పోగొట్టుకొని ఈ రోజు అనేక గ్రామాలకు వెలుగునిచ్చి వారి జీవితాల్లో మబ్బులు చాటుకుని భయంతో బతుకుతున్న భూత్పూర్ గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకొని వారికి పునరావాసం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని , ఆసరా పింఛన్ పెంచాలని, కళ్యాణ లక్ష్మి పెంచాలని వారిచ్చిన అనేక హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో వెంకటేష్, చెన్నయ్య గౌడ్ , రాము , బాల్ రెడ్డి , విజయ్ , అజయ్ కుమార్, నర్సింహా ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా అభిషేకం



ఊట్కూర్ : మండలంలోని పులుమామిడి గ్రామంలో విష్ణు స్వామి దేవాలయంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి శాఖ సభ్యులు , గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిక



మల్దకల్ : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మల్దకల్ మండలం మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేషంపల్లి నర్సింహులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గద్వాల జిల్లాలో బలమైన బీసీ నేతగా ఎదిగినా ఆయన, గత కొంతకాలంగా బీఆర్ఎస్ తగిన గుర్తింపు దక్కకపోవడంతో కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో మల్దకల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరనున్నది. వారితో పాటు మరికొందరూ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం.

ఘనంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడి జన్మదినం



గట్టు : ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న జన్మదిన వేడుకలను స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు వేమన్న ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. గట్టు మండలంలో తన జాతి ప్రయోజనాల కోసం నిస్వార్థంగా సేవ చేస్తున్నందుకు ఆయన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ రాజు, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు సునంద్, జోగులాంబ గద్వాల జిల్లా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రకాష్, తీన్మార్ మల్లన్న టీం కన్వీనర్ ప్రవీణ్ అదే విధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఏలియా దళితబంధు రాజు బండారి శాంతప్ప అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- కలెక్టర్ బీ ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు భారతరత్న డా.బీ.ఆర్.అంబేద్కర్ అని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతికి భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికీ సమాన హక్కులు కల్పించిన మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. మహిళల హక్కుల కోసం, వారి చదువు కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఎన్నో కష్టాలు ఎదురైనా ఎంతో పట్టుదలగా చదువుకున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ వీరబద్రప్ప, బీ.సీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ అధికారిణి శ్వేత ప్రియదర్శిని, జెడ్పీ సీ. ఈ. ఓ కాంతమ్మ, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రమేష్ బాబు,డీ.వై.ఎస్.ఓ బీ.ఎస్ ఆనంద్, కలెక్టరేట్ సిబ్బంది, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండలం చాగదోన గ్రామంలోని డా.బీ. ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గట్టు ఎంపీపీ జె. విజయ్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కులం పునాదుల మీద ఒక జాతిని నీతిని నిర్మించలేం అని చాటి చెప్పిన ఘనుడు , దళిత బహుజన వర్గాల ఆశాకిరణం, నేడు డా.బీ.ఆర్ అంబేద్కర్ జయంతి... భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ముని చంద్ర గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తిమ్మన్న మాజీ సర్పంచ్ ఇంజమ్మ ,సునందు , గుడిసె నరసింహులు నాగన్న, సామేలు, దేవన్న , భాస్కర్ , సుదర్శన్ డాక్టర్ అంబేద్కర్ యూత్ యూత్ సభ్యులు పాల్గొన్నారు..

మాచర్లలో..

గట్టు మండలం మాచర్ల గ్రామంలో డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గొప్ప మహనీయుడు అని, అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఒక జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, అన్ని వర్గాల , అన్ని మతాల, అన్ని కులాలకు సంబంధించిన వ్యక్తి అని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ నాగిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అలీ, మాజీ సర్పంచ్ వరలక్ష్మి వెంకటస్వామి గౌడ రాజు గౌడ్ ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : కేటీదొడ్డి మండల కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాల వేసి, జై భీమ్ అంటూ నినాదిస్తూ ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గుంతబాయి శ్రీనివాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిల్లి శ్రీను రామకృష్ణ ప్రజాపతి, జంగిలప్ప నర్సింలు, గజేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తంతంతంతంతంత : బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉండవల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీసమ్మ అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి జబ్బార్ స్థానిక ఎంపీటీసీల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో , పోలీస్ స్టేషన్లో వ్యవ సాయ శాఖ కార్యాలయం, పశు వైద్యశాల , పోస్టాఫీస్ , మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,







సమసమాజ స్థాపకుడు, కార్మికవర్గ పక్షపాతి అంబేద్కర్

- సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సమ సమాజాన్ని స్థాపించడం కోసం తన జీవితాన్ని ధారపోసి , నిరంతరం కార్మిక వర్గ పక్షపాతిగా వ్యవహరించారని సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి అన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948లో కనీస వేతనాల హక్కు చట్టాన్ని రూపొందించారని , నాడే కార్మికులకు 8 గంటల పని దినాలు ఉండాలని ,కనీస వేతనాలపై పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. రిజర్వేషన్లు ప్రవేశపెట్టి అన్ని కులాలు, మతాలకు సమాన అవకాశాలు కల్పించిన మహోన్నతుడు , సమసమాజ స్థాపకుడు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అన్నారు. ముంబైలో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదీవే తో కలిసి అనేక కార్మిక వర్గ పోరాటాలలో భాగస్వాములు అయ్యారని అన్నారు. ముంబైలో నూలు మిల్లు కార్మికులు చేసిన పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని కార్మిక హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడారని పేర్కొన్నారు. ఆర్థిక, సామాజిక అంతరాలు పరస్పర పోషకాలని రెండింటినీ ఏకకాలంలో నిర్మూలించినప్పుడే అసమానతలు తగ్గుతాయని చెప్పారని అన్నారు. ప్రభుత్వ రంగ ప్రాధాన్యతను నొక్కి చెప్తూ అన్ని పరిశ్రమలు విద్య వైద్యం వంటి అన్ని రంగాలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని తద్వారా సామాజిక న్యాయం అమలుపరచడం సాధ్యమవుతుందని తేల్చి చెప్పిన మహోన్నతుడు అంబేద్కర్ అని అన్నారు. దేశంలో ప్రవేటీకరణ విధానాలకు పెరిగే కొద్దీ వివిధ సామాజిక వెనుకబడినటువంటి తరగతులు రిజర్వేషన్లకు దూరమవుతారని,దీంతో సమాజం తిరోగమనంలోకి నెట్టివేయబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా నేటి కేంద్ర ప్రభుత్వం దేశంలో ఆర్థిక, సామాజిక అంతరాలను నిరంతరం పెంచి పోషిస్తూ కార్మికుల మధ్య వైశామ్యాలను పెంచుతున్నదని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ఆర్థిక , రాజకీయ , సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం జరిగే ఉద్యమాలలో కార్మికులు భాగస్వామ్యం కావాలని కోరారు. భూమి మొత్తం జాతీయకరణ చేసేంత వరకు.. పరిశ్రమలలో కార్మికులకు యాజమాన్య వాటా ఇచ్చేంతవరకు ఆ మహనీయుని స్ఫూర్తితో జరిగే కార్మిక వర్గ పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు రామకృష్ణ మజ్జిగ ఆంజనేయులు విష్ణు మల్లేష్ అంజి వెంకటరాజా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో .. వెలుగులు నింపిన నీలి సూర్యుడు అంబేద్కర్

- వై . పాతపల్లి నరసింహ



ధన్వాడ : మండలంలోని పాతపల్లీ గ్రామంలో గ్రామ యువకుల ఆధ్వర్యంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా వై. నర్సింహులు హాజరై ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతీయ న్యాయవాది గా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్త గా, ముఖ్యంగా సంఘ సంస్కర్తగా అవిశ్రాంతంగా పోరాడిన పోరాట యోధుడని అన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశాడని అన్నారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారని అన్నారు. మహిళలకు ఆస్తి హక్కులో పురుషులతో పాటు స్త్రీలకు కూడా సమాన అవకాశాలు ఇవ్వాలని , సమాన హక్కులు కల్పించాలని, మహిళలకు ఆర్థిక స్వాతంత్రం ఉండాలని హిందీ కోడ్ బిల్లు తీసుకొచ్చిన అప్పుడు ఉన్న అగ్రవర్ణ కుట్రలకు అది పూర్తిగా రూపుదాల్చలేదని అన్నారు. ఎంతో కొంత మహిళలపై పోరాడిన , మాట్లాడిన ఘనత అంబేద్కర్‌కు దక్కుతుందని అన్నారు. మహిళలంతా అంబేద్కర్‌కు రుణపడి ఉండాలని అన్నారు. కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి పీ.హెచ్.డీ., లండన్ విశ్వవిద్యాలయం నుంచి డీ.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాధించారన్నారు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని, మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేసి తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారన్నారు. ఎన్నో దేశాలు తిరిగి ఎంతో కష్టపడి భారతదేశానికి గొప్ప రాజ్యాంగం అందించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని అన్నారు .1956లో బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారన్నారు.1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఆయన మరణాంతరం ప్రకటించిందని, భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడని, ఆయన చేసిన విశేష కృషికి పుట్టినరోజును జరుపుకుంటారని అన్నారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు పూలమాల వేసుడే కాకుండా ఆయన ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకొని పోయినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. విద్యార్థులు అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని , ఆయన ఆలోచనలను ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య,ఖుకురత్ అలి,నర్సింహులు గౌడ్, అంజి, తిరుపతయ్య, గోపి, రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల తరబడి.. గ్రామాల్లో సమస్యల తిష్ట

- పట్టించుకోని అధికారులు, పాలకులు
- ఇబ్బందుల్లో మండల ప్రజలు
- ప్రస్తుత పాలకులు సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తుల వేడుకోలు



ఊట్కూర్ : సంవత్సరాల తరబడి మండలంలోని గ్రామాలలో ఎక్కడ చూసిన ఏదో ఒక సమస్య దర్శనమిస్తోంది.. సమస్యలు పరిష్కాం మవుతాయని మండల ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారు. కానీ పాలకులు మారుతున్నా.. సమస్యలు మాత్రం కళ్ల ఎదుటనే దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పాలకుల దృష్టికి తీసుకుని వెళ్లిన ఫలితం కనిపించకపోవటంతో మండల ప్రజలు నిరాశలో ఉన్నారు. మండలంలోని బిజ్వార్ గ్రామం నుంచి కొత్తపల్లి గ్రామానికి మట్టి రోడ్డు ఉండడంతో ఇబ్బందికరంగా మారింది. వెంటనే బీటి రోడ్డుగా మార్చాలని గ్రామస్తులు సంవత్సరాల తరబడి పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నా ఫలితం లేకపోయింది. అవుసలోని పల్లి గ్రామం నుంచి కొల్లంపల్లి గేట్ వరకు రోడ్డు వేయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎడవల్లి గ్రామంలో 8వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల ఉంది. 9 పదవ తరగతి చదువుకోవాలన్న పక్క గ్రామమైన చిన్నపొర్ల గ్రామానికి రెండు కిలోమీటర్లు నడిచి కొందరు సైకిల్ పై వెళ్లి చదువుకునే పరిస్థితి ఏర్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. గ్రామంలో 10వ తరగతి వరకు పాఠశాల ఉండేటట్లు చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో అక్కడక్కడ మురికి కాలువలు లేకపోవడంతో మురుగు రోడ్డుపై పారుతోంది. పెద్ద జట్రం గ్రామంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే బీరప్ప బండారు ఉత్సవం సందర్భంగా జరిగే ఉత్సవాలకు సరిపోయే స్థలం లేదని వెంటనే స్థలాన్ని కేటాయించాలని కురువ కులస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లాకు దగ్గర్లో ఉన్న వల్లంపల్లి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెంటనే బీటీ రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పెద్ద పొర్ల గ్రామం నుంచి చిన్న పొర్ల గ్రామానికి వెళ్లాలంటే చెరువు కట్ట దగ్గర వర్షాకాలం వస్తే చాలు నడవలేని పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో నిత్యం విద్యార్థులు చదువుల నిమిత్తం చిన్న పొర్ల గ్రామానికి వెళుతుంటారు. వర్షాకాలంలో ఆలుగు పారి రాకపోకలకు ఇబ్బందికరంగా ఏర్పడుతుందని వెంటనే కల్వర్టు నిర్మించాలని ఇరువు గ్రామాల ప్రజలు విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. పెద్ద పొర్ల గ్రామానికి బీటి రోడ్డు సౌకర్యం ఉన్న బస్సు సౌకర్యం లేదు. దీంతో విద్యార్థులు, గ్రామస్తులు రెండు కిలోమీటర్లు నిత్యం నడిచి లేదా ప్రైవేట్ వాహనాల్లో గేట్ దగ్గరకు వెళ్లి అక్కడి నుంచి నారాయణపేట, మక్తల్ పట్టణాలకు బస్సులో కళాశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి ఏర్పడింది. తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో కళాశాలలకు సకాలంలో చేరుకోటంలో ఇబ్బందికరంగా మారింది. వెంటనే తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు. పెద్ద జట్రం, మోగ్దుపూర్ అవుసలోనిపల్లి గ్రామాలకు రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేయాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు. బాపూర్ నుంచి నిల్ గుర్తి నుంచి పెద్ద జట్రం గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మొగ్దుంపూర్ గ్రామంలో గతంలో ప్రభుత్వం ఇంటి స్థలాల కోసం స్థలం కేటాయించినప్పటికీ ప్లాట్ల సైజులో సమస్య ఏర్పడింది. ఇప్పటివరకు ఆ సమస్య పరిష్కారం కాలేదని , వెంటనే సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం లేదని, వెంటనే మీటి రోడ్డు సౌకర్యం కల్పించాలని, గ్రామంలో సరైన మురికి కాలువలు లేవని మురికి కాలువలు సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. సమస్తాపూర్ , నాగిరెడ్డిపల్లి గ్రామాల మధ్య బీటీ రోడ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఓబ్లాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో మండల కేంద్రానికి రావాలన్న ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి చేరుకునే పరిస్థితి లేదా సొంత ధ్విచక్ర వాహనాల పై వెళ్లి పరిస్థితి లేదా కాలినడక వెళ్లే పరిస్థితి ఏర్పడిందని వెంటనే నారాయణపేట నుండి పగిడి మారి ఓబులాపూర్ఊట్కూర్ మక్తల్ వరకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్ నుంచి హైదరాబాద్ కు నేరుగా వెళ్లే బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇడ్లూరు గ్రామానికి అలాగే శంకర్ లింగేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లడానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని భక్తులు ఆయా గ్రామస్తులు కోరుతున్నారు చిన్న పొర్ల గ్రామం నుంచి పులిమామిడి గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని , పులిమామిడి గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రోగులకు తీసుకుని వెళ్లాలన్న దాదాపు 20 కిలోమీటర్లు దూరం నుంచి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. మహబూబ్ నగర్ హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లడానికి దాదాపు 15 కిలోమీటర్ల వరకు తగ్గిపోతుందని చిన్న పొర్ల గ్రామస్తులు అభిప్రాయం చేస్తున్నారు. చిన్న పొర్ల గ్రామం నుంచి నేరుగా హైదరాబాద్ కు వెళ్లడానికి గతంలో బస్సు సౌకర్యం ఉండేదని ప్రస్తుతం దాదాపు ఆరు సంవత్సరాలవుతున్న బస్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందికరంగా మారిందని వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. మండలంలో నెలకొన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



ఆర్థికసాయం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కాలంతో పరిగెత్తే రోజుల్లో 20 సంవత్సరాల తర్వాత స్నేహితుడికి ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు. తనతో బాల్యంలో చదివిన స్నేహితులు కష్టాల్లో ఉన్న స్నేహితునికి ఆర్థికసాయం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఆదివారం గద్వాల మండలం చేనుగొని పల్లె గ్రామానికి చెందిన వీరాంజనేయులు ఇటీవల కాలంలో పక్షవాతానికి గురైన ఆయనకు 2003-2004 సంవత్సరంలో తనతో పాటు 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. దాదాపు 20 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు తన స్నేహితునికి కష్టం వచ్చిందని రూ. 21 వేలను ఆర్థిక సహాయంగా అందించారు. వీరాంజనేయులు తో పాటు అదే బ్యాచ్కు చెందిన గుంటుపల్లి గ్రామానికి చెందిన బోయరాజు కాలు ప్రమాదవశాత్తు విరగడంతో వారికీ రూ.36 వేలను అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఉదయం లేచిన దగ్గర్నుంచి కాలంతో పరిగెత్తే రోజుల్లో స్నేహితులు తమ స్నేహితునికి కష్టం వచ్చిందని 20 సంవత్సరాల తర్వాత కూడా ఆర్థికంగా ఆదుకోవడం చాలా అభినందనీయం, మిగతా విద్యార్థులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని కష్టాల్లో ఉన్న స్నేహితులకు సహాయ సహకారాలు అందించాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గంజిపేట రాములు, మోహన్ రెడ్డి,రంగస్వామి, రామకృష్ణ, నరేందర్, గోవిందు, రవి, శ్రీను, ఫిరోజ్ , మిత్రులు పాల్గొన్నారు.

కల్వర్ట్ వద్ద మరమ్మతులు చేపట్టాలి : గ్రామస్తులు



ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ నుండి కొత్తపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పై.. అలాగే కొత్తపల్లి నుంచి ధన్వాడకు వెళ్లే రోడ్డుపై కల్వర్టులో దగ్గర గండి పడిన మాదిరిగా ఉందని మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షాకాలం వస్తే మరింత కల్వర్టు దగ్గర గండి పడిన మాదిరిగా ఉన్న ఇంకా పెద్ద అయిపోయి రాకపోకలకు ఇబ్బందికరంగా మారే అవకాశం లేకపోలేదని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాలు అవుతున్న నేటి వరకు వీటి గురించి పట్టించుకోవడంలేదని , అలాగే ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కల్వర్ట్ దగ్గర మరమ్మతులు చేయకపోతే రాబోయే వర్షాకాలంలో మరింత పెద్దగుంతగా మారిపోయే అవకాశం ఉందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే బీటీ రోడ్డుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కల్వర్ట్ వద్ద సరిచేయాలి..



రోడ్డుపై ఉన్న రెండు కల్వర్టు పైపు దగ్గర గుంత మాదిరిగా ఏర్పడింది. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. వెంటనే మరమ్మతు చేయాలి. అలాగే తమ గ్రామ ప్రధాన రహదారికి బీటీ రోడ్డు వేయాలి.

- ఆర్. నరసింహ, గ్రామస్తుడు.